# చుట్టుకొలతలు

## చుట్టు కొలతని ఎలా లెక్క కట్టాలి.




చుట్టు కొలత = 5 సెం.మీ + 5సెం.మీ +8సెం.మీ + 8సెం.మీ + 8సెం.మీ

=34 సెం.మీ

. మూసి వేసిన ప్రదేశపు అన్ని భుజాల పొడువులను కూడిక చేస్తే అది చుట్టుకొలత అవుతుంది.

### చుట్టుకొలత అంటే ఏంటి?




. చుట్టు కొలతని పరిధి అని కూడా అంటారు. దీన్ని ఆంగ్లంలో ఫిరమీటర్ అని పిలుస్తారు.

✷ చతురస్త్రం యొక్క చుట్టుకొలతను కొలవడానికి 4సార్లు కూడవల్సిన అవసరం లేదు.

✷ చతురస్త్రంలో ఒక భుజం యొక్క యూనిట్‌ని 4 చేత గుణించగా చుట్టుకొలత వచ్చును.

**ఏదైనా దీర్ఘ చతురస్త్రం యొక్క చుట్టుకొలతను ఎలా కొలవాలి?**

✷ దీర్ఘచతురస్త్రం యొక్క అన్ని భుజాలు కలిపితే చుట్టుకొలత అవుతుంది.




పద్దతి 1:- ఈ దీర్ఘ చతురస్త్రం యొక్క చుట్టుకొలత

= 9 సెం.మీ + 5సెం.మీ +9సెం.మీ+ 5సెం.మీ

= 28 సెం.మీటర్లు




పద్దతి 2:- దీర్ఘ చతురస్త్రం యొక్క ఎదురెదురు భుజాలు సమానంగా ఉంటాయని తెలుసు. అంటే ప్రతీ దీర్ఘ చతురస్త్రంలో రెండుపొడవులు మరియు రెండు వెడల్పులు ఉంటాయి. దీర్ఘచతురస్త్రం యొక్క చుట్టు కొలత = 2 పొడవు + 2 వెడల్పులు

= 2 (పొడవు + వెడల్పు)

✷ దీర్ఘ చతురస్త్రం యొక్క పొడవు, వెడల్పులను 2 చే గుణించగా చుట్టు కొలత వస్తుంది. ఎలా అంటే పైన ఇచ్చిన దీర్ఘ చతురస్త్రం యొక్క పొడవు 9 సెం.మీ మరియు వెడల్పు 5 సెం.మీ అందువల్ల 2×(9+5) సెం.మీ = 2×(14) సెం.మీ = 28 సెంటీ మీటర్లు